TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 251 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ మంగళవారం.07.04.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## నేర్చుకోవడమే న్యాయవ్యవస్థకు దిక్సూచి

రాజేంద్రనగర్ : అమృత్ తెలంగాణ: రాజ్యాంగం సజీవంగా ఉండాలంటే న్యాయవ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థలు తమ లక్ష్యాల విషయంలో ఏకీభవించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చెప్పారు. న్యాయవ్యవస్థలో మౌలిక సదుపాయాలనేవి ఐచ్ఛికం కాదనీ, అత్యవసరమేననీ, వాటిని బలోపేతం చేయటం తప్పనిసరి అని అన్నారు. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వాలు తమ వంతు కృషిని కొనసాగిస్తున్నాయని ప్రశంసించారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని బుద్వేల్‌లో రాష్ట్ర హైకోర్టు జోన్-2 భవన నిర్మాణ పనులకు సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి జస్టిస్ సూర్యాకాంత్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ హైకోర్టు సముదాయం దేశంలో నే అత్యుత్తమ హైకోర్టుగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కోర్టు గదులు, పరిపాలనా భవనాలు, ఆర్కైవ్స్, నివాస మౌలిక సదుపాయాలు, శిక్షణా కేంద్రాలన్నింటినీ సకల సౌకర్యాలతో ఒకే ప్రాంగణంలో నిర్మించేందుకు ప్రభుత్వం సంకల్పించటం అభినందనీయమన్నారు. న్యాయవ్యవస్థ తన సొంత నిబంధనల ప్రకారం, తన సొంత పరిధిలో పనిచేస్తుందని చెప్పారు. మనం సిద్ధాంతం నుంచి ఆచరణలోకి మారినప్పుడు సంస్థాగత స్వయం సమృద్ధి ఇలాగే ఉంటుందనీ, నేర్చుకోవడం మానేస్తే న్యాయవ్యవస్థ పరిణామం చెందడం కూడా ఆగిపోతుందని వివరించారు. హైకోర్టు ఆడిటోరియంలో జిల్లాల న్యాయ సదస్సులు, శిక్షణా కార్యక్రమాలు, పౌరుల కోసం న్యాయ అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు.

మూడు అంతస్తుల్లో నిర్మిస్తున్న సెంట్రల్ రికార్డ్ రూమ్ కూడా అంతే ముఖ్యమైనదనీ, భద్రపరిచిన, అందుబాటులో ఉన్న పూర్వ తీర్పులు, ఆ తర్వాత వచ్చే ప్రతి తీర్పునూ బలోపేతం చేస్తాయని చెప్పారు. దీనికి తగినంత ప్రాధాన్యత, ప్రాముఖ్యత ఇవ్వటం హర్షణీయమంటూ ప్రభుత్వ ప్రణాళికను ప్రసంసించారు. సుస్థిర మౌలిక సదుపాయాలను మొదటి నుంచే డిజైన్‌లో పొందుపరిచారన్నారు. ఈ భవనం తరతరాల న్యాయమూర్తులకు, వ్యాజ్యదారులకు సేవలందించే ప్రాంగణం కాబట్టి ఈ భూమిని గౌరవించాలని సూచించారు. కొత్త భవనం కోసం వందెకరాలు కేటాయించడమేగాకుండా, ఈ ప్రాజెక్టుకు రూ.2,500 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సీజేఐ ధన్యవాదాలు తెలిపారు.

రాబోయే వందేండ్ల పాటు సేవలందించేలా రూపొందించిన ఈ కొత్త హైకోర్టు ప్రాంగణం రెండేండ్లలో పూర్తవుతుందని చెప్పారు. 2024లో శంకుస్థాపన చేసిన జోన్-1 పురోగతిపై సంతృప్తిని వ్యక్తం చేస్తూ, జోన్-2 కూడా మరో కీలకమైన మైలురాయిగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు పీఎస్ నరసింహ, ఉజ్జల్ భూయాన్, ఎస్వీ భట్టి, అలోక్ అరధే, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్‌కుమార్ సింగ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి



కె.రామకృష్ణారావు, రోడ్లు, భవనాల శాఖ సెక్రెటరీ వికాస్‌రాజ్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌జీ కర్ణన్, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఈ భవన నిర్మాణ డ్రాయింగ్‌లు, కోర్టు నమూనాలను సీజేఐ, సీఎం తదితరులు పరిశీలించారు.

ప్రార్థనా మందిరాలకంటే పవిత్రం : సీఎం రేవంత్‌రెడ్డి

కోర్టును నిర్మిస్తే ఒక పవిత్ర స్థలాన్ని నిర్మించినట్టే. గుడి, మసీదు, చర్చి కంటే ఎక్కువగా అన్ని మతాల వారందరికీ ఇది ఒక పవిత్రమైన ప్రదేశం. తన ప్రజా జీవితంలో ఈ శంకుస్థాపన సందర్భాన్ని ఒక అరుదైన, చారిత్రాత్మక ఘట్టంగా నిలుస్తుంది. ఏ నాయకుడి జీవితంలోనైనా కోర్టు సముదాయాన్ని నిర్మించటమనేది అరుదుగా జరుగుతుంది. శాసన, కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలు స్వయంప్రతిపత్తితో, పరస్పర ఆధారితాలుగా గౌరవంతో పనిచేస్తాయి. సామాన్య పౌరుడు న్యాయం కోసం తట్టే చివరి ద్వారం, ఆఖరి ఆశ్రయం న్యాయస్థానమే. నూతన హైకోర్టు సముదాయం న్యాయానికి ప్రతీకగా, ప్రజాస్వామ్యానికి క్రియాశీల జీవనాడిగా నిలవాలి.

రాబోయే వందేండ్లపాటు పేదలు, బలహీనులు, గొంతులేనివారు, అణగారిన వారు తమ వాణిని వినిపించుకోవడానికి వీలుగా ఈ న్యాయ దేవాలయం తన సేవలందించాలి. ప్రజాస్వామ్య విలువలకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. న్యాయవ్యవస్థకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించటమనేది కార్యనిర్వాహకవర్గం ముఖ్యమైన బాధ్యత. కోర్టులోని అన్ని విభాగాలు పరస్పర గౌరవంతో కలిసికట్టుగా పనిచేయాలి. ఘర్షణలకు దూరంగా ఉండాలి. తీర్పులు, తీర్మానాలకే కాకుండా, న్యాయవ్యవస్థ పరిశీలనలు, అభిప్రాయాలను కూడా గౌరవిస్తాం. హైదరాబాద్‌లోని ప్రస్తుత హైకోర్టు భవనానికి చారిత్రకంగా ఎంతో ప్రాధాన్యత, ప్రాముఖ్యత ఉన్నప్పటికీ అది వ్యాజ్యదారులు, న్యాయవాదులు, సిబ్బంది అవసరాలను ముమ్ముందు తీర్చలేవు. అందువల్లే అత్యాధునిక ప్రాంగణాన్ని నిర్మించేందుకు సంకల్పించాం.

## కాఫీ టేబుల్ బుక్ ను ఆవిష్కరించిన సీఎం



ముధోల్ : అమృత్ తెలంగాణ:జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా రూపొందించిన 'కాఫీ టేబుల్ బుక్'ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర లో సోమవారం ఆవిష్కరించారు. ఇందులోని అంశాలను కలెక్టర్ అభిలాష అభినవ్ వివరిస్తూ ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, మంత్రులకు నిర్మల్‌లో ప్రసిద్ధిగాంచిన కొయ్య బొమ్మలు, పెయింటింగ్స్‌ను జ్ఞాపికలుగా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారు సుదర్శన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యేలు పవార్ రామారావు పటేల్, ఏలేటి మహేశ్వర్ రెడ్డి, వెడ్మ బొజ్జు పటేల్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, జిల్లా ఎస్పీ జానకి షర్మిల,

నిర్మల్, బైంసా మున్సిపల్ చైర్మన్లు అప్పాల కావ్య, దత్తాత్రి, అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో విజయరామారావు, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తాం, ఆదిలాబాద్‌కు నీళ్లందిస్తాం- సీఎం రేవంత్ రెడ్డి

### జూన్ 2లోపే ఎయిర్ పోర్టుకు శిలాఫలకం వేస్తాం

### దేశంలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడను త్వరలోనే ఆదిలాబాద్ లో ప్రారంభిస్తాం

### మరోసారి కాంగ్రెస్ పార్టీనే గెలుస్తుంది

### 2034 వరకు ప్రజా పాలన కొనసాగుతుంది


ఆదిలాబాద్, అమృత్ తెలంగాణ: తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ ను తిరిగి చేపడతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రాజెక్ట్ ను పూర్తి చేసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు తాగు, సాగు నీటిని అందిస్తామన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ ను ప్రారంభించేందుకు తానే వస్తానని కూడా చెప్పారు. ఆదిలాబాద్ లో ఎయిర్ పోర్టు ఏర్పాటునకు కృషి చేస్తామన్నారు ముఖ్యమంత్రి రేవంత్. ఆదిలాబాద్ ప్రాంతాన్ని పర్యాటక, పారిశ్రామిక కేంద్రంగా మారుస్తామన్నారు. ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో సీఎం రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడారు.

"ఆదిలాబాద్ జిల్లా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాం. నాటి నుండి నేను, భట్టి విక్రమార్క ఆదిలాబాద్ జిల్లాపైనే ప్రత్యేక దృష్టి సారించి అన్ని కార్యక్రమాలను ఇక్కడి నుండి మొదలు పెట్టాం. ప్రభుత్వాల నిర్లక్ష్యం, ప్రణాళికలు లేకపోవడంతో ఆదిలాబాద్ జిల్లా ఇంకా వెనకబడి ఉంది. అపారమైన వనరులు ఉన్నప్పటికీ ఆదిలాబాద్ ప్రజలు వెనకబడే ఉన్నారు. ఆదివాసీ పటేళ్లకు ఇచ్చిన హామీలు నెరువేరుస్తున్నాం. పాలమూరు సమానంగా ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధి చేస్తాం.

ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయం. విపక్షాలను మేము ఎప్పుడూ శత్రువులుగా చూడం. విపక్ష పార్టీ నేతలు మాకు రాజకీయ ప్రత్యర్థులే తప్ప శత్రువులు కాదు. అభివృద్ధి ప్రణాళికలో అందరినీ భాగస్వామ్యం చేస్తున్నాం. విపక్ష నేతలు చెప్పిన సమస్యలు తీరుస్తున్నాం. ఆనాడు సీఎం, మంత్రులు వస్తున్నారంటే.. విపక్ష నేతలను అరెస్ట్ చేసి కట్టడి చేసేవారు. గత ప్రభుత్వంలో విపక్ష నేతలను గౌరవించిన సంస్కృతి లేదు. కానీ.. మేము విపక్ష నేతలను వేదికపైకి పిలిచి గౌరవిస్తున్నాం. మాది ప్రజాస్వామిక పాల. ప్రతిపక్షాలకు కూడా అవకాశం ఇస్తాం. మా ఎంపీ, ఎమ్మెల్యేలు లేని చోట కూడా నిధులిచ్చి అభివృద్ధి చేస్తున్నాం. నిర్మల్ లో మా ఎమ్మెల్యే లేకపోయినా 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేశాం.

ఆదిలాబాద్ కు ఎయిర్ పోర్ట్, యూనివర్సిటీ..

మహిళల ఆర్టీసీ ఉచిత ప్రయాణానికి 10వేల కోట్లు ఖర్చు చేశాం. 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఇస్తున్నాం. ఆహానా పెళ్ళంట సినిమా తరహాలో కోడిని వేలాడదీసినట్టు ఆనాడు డబుల్ బెడ్రూమ్ ఇళ్లను చూపించారు. 3 కోట్ల 17 లక్షల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం. జిల్లా, రెవెన్యూ, మండల, గ్రామాల సరిహద్దులు 2027 వరకు మార్చొద్దని కేంద్రం ఆదేశాలు ఇచ్చింది. లక్ష



కోట్లు ఖర్చు చేసిన కాళేశ్వరం.. కులేశ్వరం అయింది. తుమ్మిడిహెట్టి నుండి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును త్వరలోనే ప్రారంభిస్తాం. కేంద్రంతో మాట్లాడి.. జూన్ 2న ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ ప్రారంభిస్తాం. దేశంలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడను ఆదిలాబాద్ లో ప్రారంభిస్తాం. భూసేకరణ జరుగుతుంది. ఆదిలాబాద్ లో త్వరలోనే యూనివర్సిటీని ప్రారంభిస్తాం.

నా మనవడికి బాసర క్షేత్రంలోనే అక్షరాభ్యాసం చేయించాం. బాసర ఆలయ అభివృద్ధి పనులకు రూ.225 కోట్లు కేటాయించాం. ఇంకా అవసరం అయితే కేటాయిస్తా. గూడెం సత్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. బాసర నుండి భద్రాచలం వరకు గోదావరి పుష్కరాల్లో భాగంగా ఆలయాలను అభివృద్ధి చేస్తాం. ఆదిలాబాద్ జిల్లాకు వచ్చినప్పుడల్లా నిధులు తీసుకొస్తూనే ఉంటా.

గంజాయి, డ్రగ్స్, మందు బాట పట్టిన యువతను క్రీడలవైపు దారి మళ్లిస్తున్నాం. ఆదాయం పెంచాలి. పేదవాడికి పంచాలి అనేదే మా లక్ష్యం. కొంతమందికి మా అభివృద్ధి నచ్చడం లేదు. గత ప్రభుత్వం పదేళ్లలో చేయని పనులు మేము చేస్తున్నాం. పిప్రి వేదికగా చెబుతున్నా మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది. 2034 వరకు ప్రజా పాలన కొనసాగుతుంది. మా హయాంలో ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి చెందిన జిల్లాగా మారుతుంది. పదేళ్లలో చేసిన 8 లక్షల కోట్ల అప్పుల నుండి ఇప్పుడిప్పుడే బయటపడేస్తుంటే విపక్షాలు సహకరించాలి కదా? అసెంబ్లీలో మాట్లాడదాం రండి అంటే రారు. బయట ప్రజలను మాత్రం మభ్య పెడతారు. నిర్బంధాల నుండి తెలంగాణ ప్రజలు స్వేచ్ఛగా బతుకుతున్నారు. తెలంగాణలో మళ్ళీ గడీల పాలన రానివ్వం. 2034 వరకు మా ప్రభుత్వం కొనసాగుతుంది" అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## బాసర ఆలయ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి భూమిపూజ



హైదరాబాద్: : అమృత్ తెలంగాణ:బాసర జ్ఞాన సరస్వతి ఆలయ పునర్నిర్మాణం పనులకు సీఎం రేవంత్ రెడ్డి సోమవారం భూమి పూజ చేశారు. హైదరాబాదు నుండి ప్రత్యేక హెలికాప్టర్ లో బాసరకు చేరుకున్నారు. అనంతరం అమ్మవారు ఆలయంలో మనమడి అక్షరాభ్యాసం పూర్తి అయిన తర్వాత, ఆలయ పునర్నిర్మాణం కోసం మంజూరు చేసిన 225 కోట్ల రూపాయల పనులను డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కతో కలిసి భూమి పూజ చేశారు. అలాగే ముధోల్ కు 200 కోట్లరుపాయలతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, కాంప్లెక్సు అక్కడే శంకుస్థాపన చేశారు. ఆలయ పూజారుల వేదమంత్రోచరణల మధ్య ఆలయ పునర్ నిర్మాణ పనులను సీఎం ప్రారంభించారు. ముందుగా గడ్డ పారతో తవ్వి, ఇసుక, సిమెంట్ మిశ్రమాన్ని వేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా ఇంఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపి గొడం నగేష్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ కొమరయ్య, దండె విఠల్ , ఎమ్మెల్యే లు రామారావు పటేల్, బొజ్జు పటేల్, మహేశ్వర్ రెడ్డి, కలెక్టర్ అభిలాష అభినవ్, మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు, నారాయణరావు పటేల్, విట్టల్ రెడ్డి, రేఖ శ్యామ్ నాయక్, స్థానిక సర్పంచ్ తీగల వెంకటేష్ గౌడ్, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## టోల్ ప్లాజాల వద్ద ఇకపై 'నో క్యాష్'..

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: జాతీయ రహదారులపై ప్రయాణించే వారికి కేంద్ర ప్రభుత్వం కీలకమైన అప్‌డేట్ ఇచ్చింది. ఏప్రిల్ 10వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా ఉన్న అన్ని టోల్ ప్లాజాల వద్ద నగదు చెల్లింపులను పూర్తిగా నిషేధిస్తున్నట్లు ప్రకటించింది. ఇకపై టోల్ రుసుమును కేవలం డిజిటల్ పద్ధతుల్లోనే చెల్లించాల్సి ఉంటుంది. ఈ మార్పులతో టోల్ గేట్ల వద్ద ట్రాఫిక్ సమస్యలు తగ్గుముఖం పడతాయని ప్రభుత్వం భావిస్తోంది. తాజా నిబంధనల ప్రకారం, వాహనదారులు టోల్ రుసుమును ఫాస్టాగ్ లేదా యూపీఐ ద్వారా మాత్రమే చెల్లించాలి. ఒకవేళ వాహనానికి ఫాస్టాగ్ లేకపోతే, యూపీఐ ద్వారా సాధారణ




రుసుము కంటే 1.25 రెట్లు అధికంగా చెల్లించాల్సి వస్తుంది. టోల్ ప్లాజాల వద్ద నగదు స్వీకరించే కౌంటర్లు పూర్తిగా మూసివేయనున్నారు. అంతేకాకుండా, టోల్ మినహాయింపు కోసం తమ గుర్తింపు కార్డులను (ఐడీ కార్డులు) చూపించే విధానానికి కూడా ప్రభుత్వం స్వస్తి పలికింది. మినహాయింపు పరిధిలోకి వచ్చే ప్రభుత్వ అధికారులు, ఇతర ప్రముఖులు సైతం తమ వాహనాలకు తప్పనిసరిగా 'ఎగ్జెంప్టెడ్ ఫాస్టాగ్' తీసుకోవాలి.

## మే 1 నుండి గిగ్ వర్కర్ల చట్టం అమలు: మంత్రి వివేక్

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలోని లక్షలాది మంది గిగ్ వర్కర్ల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, మే 1 నుండి గిగ్ వర్కర్ల చట్టం అమలులోకి వస్తుందని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకం ద్వారా రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం గిగ్ వర్కర్లకు కూడా వర్తిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ చట్టం ద్వారా ఏర్పాటు చేసే బోర్డులో ప్రభుత్వంతో పాటు గిగ్ వర్కర్ల యూనియన్ సభ్యులు కూడా ఉంటారని, అగ్రిగేటర్ల ఇష్టారాజ్యానికి అడ్డుకట్ట వేస్తూ, వారి నుంచి వసూలు చేసే 'సెస్' నిధులను కార్మికుల ఆరోగ్య, సామాజిక భద్రతకు వినియోగిస్తామని వివరించారు.

# పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు మూడేళ్లు

## ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రావడంలో భట్టి పాదయాత్ర ది కీలక భూమిక



గతంలో పాదయాత్ర చేపడుతున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దృశ్యం



ఇచ్చోడ మండల కేంద్రం



ఇంద్రవెల్లి కుమ్మరిగూడెం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సాగునీరు ప్రాజెక్టులు, ఇందిరమ్మ ఇల్లు, గిరిజనుల సాగుకు ఇందిరా సౌర గిరి జల వికాసం వంటి అనేక సంక్షేమ పత్రాలు సీఎం చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ పిప్పిరి గ్రామంలో భారీ బహిరంగ సభ ముఖ్యఅతిథిలుగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం పార్టీ విక్రమార్కమల్లు ప్రత్యేక రాష్ట్రం సాధిస్తే మన నీళ్లు, నిధులు, నియామకాలు మనకే అన్న ఏకైక లక్ష్యంతో తెలంగాణలోని సబ్బండ వర్గాలు ఒక్కటై ముందుకు నడిచాయి. పార్లమెంట్ లో బలం లేకపోయినా తెలంగాణ ప్రజల బలమైన ఆకాంక్షను గుర్తించిన శ్రీమతి సోనియా గాంధీ మార్గదర్శనములోని ఆనాటి యూపీఏ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది. తెలంగాణ ఏర్పాటు కాగానే అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాటు పరిపాలించింది. ప్రత్యేక రాష్ట్రంలో తమ ఆశలు, ఆకాంక్షలు నెరవేరుతాయని ఓపికగా రాష్ట్ర ప్రజలు ఎదురు చూశారు. కోరికలు నెరవేరకపోవడం ఒకవైపు అయితే మరోవైపు కనీసం మాట్లాడే స్వేచ్ఛ లేకుండా పోయింది, దొరల గడిలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం బందీగా మిగిలింది. రైతుల ఆత్మహత్యలు పెరిగాయి, కెసిఆర్ సర్కార్ ఇస్తామన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం పేదలు ఎదురుచూసి వారి కళ్ళు కాయలు కాసాయి తప్ప ఇల్లు రాలేదు. ఉద్యోగం ఉపాధి లేక ముంబైకి వలస పోతున్న పరిస్థితి. అటవీ హక్కుల చట్టం ద్వారా వచ్చిన భూమిని గిరిజనులు సాగు చేసుకోలేని పరిస్థితి. ప్రశ్నించే గొంతుక అయిన విపక్షాన్ని టిఆర్ఎస్ తన ఆర్థిక అంగ బలంతో ముక్కలు చేసింది. తిరిగి ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం బతికి బట్ట కట్టాలంటే, సోనియా గాంధీ ఆశించిన కలలు నెరవేరాలంటే ప్రజలను కూడగట్టడమే మిగిలిన ఏకైక మార్గం. స్వయంగా వారి వద్దకు వెళ్లి వారితో కలిసి నడిచి, వారు పెట్టింది తిని వారిలో ధైర్యం నింపడమే కాదు రాబోయేది ఇందిరమ్మ ప్రభుత్వం మీ అందరి కన్నీళ్లు తుడిచే బాధ్యత నాది అని నాటి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు పీపుల్స్ మార్చ్ పేరిట సాధారణ ఎన్నికల ముందు నడివేసవిలో శ్రీకారం చుట్టారు. 2023 మార్చి 16 ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలోని పిప్పిరి గ్రామం నుంచి ఖమ్మం వరకు సుదీర్ఘ పాదయాత్రను కాంగ్రెస్ అధిష్టానం ఆశీస్సులతో ప్రారంభించారు. ఈ యాత్రలో ఆయన మండుటెండలను ప్రకృతి ప్రతికూలతను లెక్కచేయకుండా ప్రజల మధ్యలో నడిచారు. మండు వేసవిలో నిప్పులు కురిసే ఎండలోను అర్ధరాత్రి అకాల వర్షాలు ఈదురుగాలతో కూడిన వాతావరణాన్ని తట్టుకుంటూ భట్టి విక్రమార్క పాదయాత్ర ముందుకు సాగింది. యాత్ర క్రమంలో రెండుసార్లు ఆయన వడదెబ్బతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వైద్యుల సూచన మేరకు రెండు రోజులపాటు విశ్రాంతి తీసుకొని ఆయన తదేక దీక్షతో తిరిగి పాదయాత్రను కొనసాగించారు. పాదయాత్ర కొనసాగిన మూడు నెలల పాటు ఆయన ఏ ఒక్క రోజు వాహనంలో ఎక్కడం కానీ నిద్రించడం కానీ జరగకపోవడం గమనార్హం. 2023 మార్చి 16న ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలోని పిప్పిరి గ్రామంలో ప్రారంభించిన పాదయాత్ర చివరకు 2023 జులై 2న ఖమ్మంలో రాహుల్ గాంధీ భారీ సభతో పాదయాత్ర ముగిసింది. మొత్తం 109 రోజుల పాటు సాగిన ఈ యాత్రలో భట్టి విక్రమార్క సుమారు 1,364 కిలోమీటర్లు నడిచారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మొత్తం 17 జిల్లాలు 36 అసెంబ్లీ నియోజకవర్గాలు దాటి ముందుకు సాగింది. ఈ యాత్రలో ఆయన 700 పైగా గ్రామాలను సందర్శించి వందకు పైగా కార్నర్ మీటింగ్లో హాజరైన అశేష జన వాహిని ఉద్దేశించి ప్రసంగించారు. పాదయాత్రను మరింత ముందుకు తీసుకువెళ్లే ఉద్దేశంతో అధిష్టానం సూచన తో మంచిర్యాల, షాద్నగర్, ఖమ్మం మూడు చోట్ల భారీ బహిరంగ సభలు సైతం నిర్వహించారు. ఈ సభలకు యావత్ వర్గాలతో పాటు కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున కదిలి వచ్చాయి. ఈ పాదయాత్రలో ప్రజల సమస్యలను వినడమే కాకుండా అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను కూడా హామీల ద్వారా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆనాడు ప్రజలకు వివరించారు. నిరుపేదలకు ఒక్కొక్కరికి ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇళ్ల పథకం, రైతులపై ఉన్న రుణ భారాన్ని తొలగించేందుకు ఒకేసారి రెండు లక్షల రైతు రుణమాఫీ, పేద కుటుంబాలకు ఆర్థికంగా ఆసరాగా నిలిచేందుకు 500 కే గ్యాస్ సిలిండర్, పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంచడంతో పాటు అనేక కొత్త వ్యాధుల చికిత్సకు ఆరోగ్యశ్రీలో అవకాశం కల్పించడం, మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం వంటి ఆరు గ్యారెంటీలను ప్రకటించారు. ముందుచూపు, ఎంతో గుండె నిబ్బరంతో నాటి గడీల పాలన కు అడ్డంగా నిటారుగా నిలబడి సీఎల్పీ నేతగా నాడు భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర తిరిగి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీనీ అధికారంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించింది. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ప్రభావం 2023లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది యాత్ర సాగిన 36 నియోజకవర్గాల్లో 26 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించడం పీపుల్స్ మార్చ్ యాత్ర ప్రభావాన్ని స్పష్టంగా చెబుతోంది. భట్టి విక్రమార్క ఏ పని చేసినా ఒక పద్ధతి ప్రకారం చేస్తారు, పనికి ఓ అందమైన ముగింపును ఇస్తారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో అది స్పష్టం అయింది. తాను ప్రతి రోజు పాదయాత్రలో కలిసిన మనుషుల పేర్లు, గ్రామాల పేర్లు, సమస్యలను ప్రత్యేకంగా ఆయన డైరీలో రాసుకున్నారు. తనకు భోజనం పెట్టిన తల్లుల కుటుంబ వివరాలు నమోదు చేసుకున్నారు. అధికారంలోకి రాగానే ఆయన కీలక బాధ్యతలు చేపట్టారు ఓవైపు డిప్యూటీ సీఎం గా మరోవైపు ఆర్థిక ఇందన మరియు ప్రణాళికా శాఖ బాధ్యతలు భుజానికి ఎత్తుకున్నారు. అయినప్పటికీ పాదయాత్ర సందర్భంలో తాను ఇచ్చిన హామీలు అన్నీ అమలు చేయాలన్న దృఢ సంకల్పంతో ఆ సమస్యలకు ఆయన పరిష్కార మార్గం చూపుతున్నారు. ఇప్పటికే ఒకసారి ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాలకు వెళ్లి నాడు తనతో పాదయాత్రలో నడిచిన వారితో కలిసి ముచ్చటించి వారి సమస్యలు కొన్ని తీర్చి వచ్చారు. తన ఇంట్లో పాదయాత్రికుల ఫోటోల మాత్రమే కాదు తన ఇంట్లో జరిగే శుభకార్యానికి వారిని ప్రత్యేక అతిధులుగా ఆహ్వానించి గౌరవించడం మనందరం చూసాం. అదే స్ఫూర్తితో పీపుల్స్ మార్చు పాదయాత్రకు పునరంకితం అవుతూ మరోసారి ఈనెల 6న పిప్పిరి గ్రామంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు సీఎం రేవంత్ రెడ్డి తో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలువురు మంత్రులు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధికారులు ప్రజా పరిధిలో పాల్గొంటున్నారు. ఈ సభలో పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో తాను ఇచ్చిన హామీలు అమలు చేసే పత్రాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున జరుగుతున్న 99 రోజుల 'ప్రజా పాలన' ఉత్సవాల్లో భాగంగా మరియు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి బలమైన పునాది వేసిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మూడేళ్లు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని డిప్యూటీ సీఎం ఆదేశం మేరకు అధికారులు శరవేగంగా ఏర్పాటు చేస్తున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాలు పేదలకు పంపిణీ చేసిన అసైన్డ్ భూములను గత బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ ద్వారా నిషేధిత జాబితాలో చేర్చింది దీనివల్ల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పీపుల్స్ పాదయాత్ర సందర్భంగా రైతులు డిప్యూటీ సీఎం దృష్టికి తమ సమస్యను తీసుకువచ్చారు. ఆనాడు పిసిసి అధ్యక్షుడిగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాటి సీఎల్పీ నేతగా ఉన్న తాను కలిసి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులను వేధిస్తున్న ధరణిని రద్దు చేస్తామని పారదర్శకమైన పాలన వ్యవస్థను తెస్తామని హామీ ఇచ్చారు. ఆ మాట మేరకు అధికారంలోకి రాగానే భూభారతి కొత్త చట్టాన్ని తీసుకువచ్చారు. గత ప్రభుత్వం అసైన్డ్ భూములను పార్ట్ బి లో పెట్టి రైతులకు హక్కులు లేకుండా చేసింది కానీ తమ ప్రభుత్వం చట్టబద్ధంగా వారి హక్కులను కాపాడుతుందని స్పష్టం చేస్తూ ఈ దిశగా చర్యలు తీసుకోవాలని ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల కలెక్టర్లను డిప్యూటీ సీఎం ఆదేశించారు. 2004లో జలయజ్ఞం కార్యక్రమంలో ఆడ వద్ద కొమరం భీం ప్రాజెక్టులు ప్రారంభమైనప్పటికీ గత పది సంవత్సరాలుగా కాలువల నిర్మాణం పూర్తి కాకపోవడంతో సాగునీరు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో కుడి ఎడమ కాలువలు వెంటనే పూర్తి చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. అలాగే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కీలకంగా ఉన్న చికుమాను, పులిమడుగు, కుప్టీ త్రివేణి సంగమం ప్రాజెక్టులకు సంబంధించిన వివిధ రకాల అనుమతులను ఈ సందర్భంగా ఇవ్వనున్నారు. గిరిజనుల అభ్యున్నతి కోసం ఇందిరా సౌరగిరి జలవికాసం పథకం ద్వారా సాగును ప్రోత్సహించనున్నారు. గిరిజన మహిళలు స్వయం ఉపాధిలో రాణించేలా వారికి వడ్డీ లేని రుణాలు అందిస్తూ తగిన ప్రణాళికలు రూపొందించాలని సభ నేపథ్యంలో డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. కేస్లాపూర్ లోని నాగుబా దేవాలయాన్ని సందర్శించినప్పుడు మెస్రం వంశీయులు వారి సమస్యలను డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకువచ్చి వివరించిన విషయాన్ని అధికారులకు వివరించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనున్నారు. ఏజెన్సీ మరియు గిరిజన ప్రాంతాల్లో మంజూరు చేసిన ఇళ్ల కంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చిన వాటిని స్వీకరించాలని అధికారులను ఆదేశించారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో జగ్జీవాన్ రామ్ జయంతి కార్యక్రమం

## ఘన నివాళి అర్పించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్






జగిత్యాల అమృత్ తెలంగాణ ఏప్రిల్ 05: స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సంస్కర్త మరియు సమానత్వ ఉద్యమానికి నిలువెత్తు ఉదాహరణగా నిలిచిన గొప్ప నాయకుడు, భారత మాజీ ఉపప్రధానమంత్రి బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జగ్జీవన్‌రామ్ ఫోటోకు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... సామాజిక అసమానతలకు ఎదురు చెప్పుతూ, అణగారిన వర్గాల అభ్యుదయానికి పాటుపడిన సంఘసంస్కర్త అని విద్య, వ్యవసాయం, రక్షణ, కార్మిక రంగాల్లో కీలకంగా సేవలందించిన జగ్జీవన్‌రామ్ గారు భారత సమాజ నిర్మాణంలో తనదైన ముద్ర వేశారు అన్నారు. మనం కూడా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ, సమానత్వం, సోదరత్వం కలిగిన సమాజ నిర్మాణం కోసం ప్రయత్నించాలని ఎస్పీ అన్నారు. ఆ మహానీయులను స్మరింస్తూ.. మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర్య సమరయోధులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ సైదులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఒంటరితనం వృద్ధాప్యం కారణంగా జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య



మృతుడి ఫైల్ ఫోటో

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ ఏప్రిల్ :5 ఇబ్రహీంపట్నం మండలం యామాపూర్ గ్రామానికి చెందిన జంబుక ఆశన్న తండ్రి గంగారం, వయస్సు78 సం.లు,కులం ఎస్సీ మాల అనునతను గత కొంతకాలంగా గ్రామ సుంకరీ పని చేసి 2025 జూలై నెలలో రిటైర్డ్ అయి అప్పటినుండి ఇంటి వద్ద ఒక్కడే ఉంటున్నాడు, మృతుడి భార్య 20 సంవత్సరాల క్రితమే మరణించగా మృతుడికి ముగ్గురు కుమారులు కలరు, రిటైర్డ్ అయి ఇంటి వద్ద ఉన్నప్పటి నుండి ఒంటరిగా బాధపడుతూ మరియు వయసు పైబడిన కారణంగా జీవితం పై విరక్తి చెంది ఈరోజు తేదీ 5 4 2026 రోజున ఉదయం సుమారు 4 గంటల సమయంలో అతని ఇంటి ముందు గల రేకుల షెడ్డు కి తాడుతో ఉరీ పెట్టుకొని మరణించినాడని మృతుడి చిన్న కోడలు అయిన జంబుక మమత భర్త సుధాకర్,40 సం.లు అనునామే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన ఇబ్రహీంపట్నం ఎస్సై నవీన్ కుమార్

# అత్యవసర సమయంలో రక్తదానం చేసిన ఉపాధ్యాయుడు

## ప్రతి మూడు నెలలకు ఒక్క సారి తప్పకుండా రక్త దానం





మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఏప్రిల్ 05: మెట్పల్లి పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మంజుల అను మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఏ పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ కేర్ ఫిజియోథెరఫీ డా?? అజిమ్ ని, రక్తదాతల అనుసంధాన కర్త లిఉదయ్ కుమార్ ని సంప్రదించగా లికోజన్ కొత్తూర్ గ్రామంలో గవర్నమెంట్ స్కూల్ లో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూ,జగ్గసాగర్ గ్రామానికి చెందిన జంగం రంజిత్ కి సమాచారం తెలుపగ రంజిత్ వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది. అత్యవసర సమయంలో 10వ సారి రక్తదానం చేసి ప్రాణధాతగా నిలిచిన జంగం రంజిత్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, ప్రేరణ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపాకులు, జనసేన నాయకులు ఎలగందుల అజయ్, డా. అజిమ్, ఉదయ్ కుమార్ యువజన సంఘాల సభ్యులు, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు. రంజిత్ ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ సామాజిక సేవలో ఎప్పుడు ముందు ఉంటారు, ప్రతి 3 నెలలకు ఒక్కసారి రక్తదానం చేస్తూ యువతకి ఆదర్శంగా నిలుస్తున్నారు.

# మున్నూరు కాపు సంఘ అధ్యక్షుడుగా తోట ప్రసాద్, కార్యదర్శి ఆగ సురేష్

## సంఘ అభివృద్ధికి కృషి చేస్తాం. అధ్యక్ష,కార్యదర్శులు



మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఏప్రిల్ 05: మున్నూరు కాపు దుబ్బవాడ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన సంఘం అధ్యక్షుడు తోట ప్రసాద్, కార్యదర్శి ఆగ సురేష్ లు తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా తోట ప్రసాద్, కార్యదర్శి గా ఆగ సురేష్, ఉపాధ్యక్షుడిగా నాగుల జైపాల్, క్యాషియర్ గా ఉసికేల లక్ష్మణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా తోట శివ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దొనికేల నవీన్, దోమకొండ రమేష్, జంగిటి గంగాధర్, అరిగేలా భూమయ్య, శివన్నోళ్ల రాజు, గోల్కొండ నాగరాజు, శ్రీనివాస్, రామ్ రెడ్డి, నునుగొండ చంద్ర మోహన్, గుర్రాల కిషన్, గందే వేణు గోపాల్, విజయ్, దొమ్మటి శంకర్, సిర్ప నవీన్, షేర్ వేణు, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలి కుంట వ్యాధి నివారణ కార్యక్రమంలో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

## మావల లో జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం కింద ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం



పశువులకు టీకాలు వేస్తున్న దృశ్యం



మీడియాతో మాట్లాడుతున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం కింద నిర్వహిస్తున్న ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం మావల గ్రామంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డిపార్ట్మెంట్ జెడిఎ రామారావు తో కలిసి తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా ఉండేందుకు ఉచితంగా టీకాలు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పశువుల ఆరోగ్యం రైతుల ఆర్థిక స్థితికి ఎంతో ముఖ్యమని తెలిపారు. పశుసంపదను రక్షించేందుకు ప్రభుత్వం చేపడుతున్న ఈ టీకాల కార్యక్రమాన్ని రైతులు, పశు పోషకులు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య అధికారులు డా దూద్ రామ్ రాథోడ్, మావల సర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్, ఉప సర్పంచ్ కొత్తపల్లి స్వప్న అడేళ్లు, సిబ్బంది, స్థానిక నాయకులు, రైతులు మరియు పశుపోషకులు పాల్గొన్నారు.

# ప్రజాల పిర్యాదుల పై అధికారులు వెంటనే చర్యలు తీసుకొని పరిష్కరించాలి

సూర్యాపేట.అమృత్ తెలంగాణ:ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించాలని, నిర్లక్ష్యం చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. రాష్ట్ర స్థాయి గ్రీవిన్స్ లకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎప్పటికప్పుడు దరఖాస్తు లను పరిష్కరించాలని తెలిపారు.ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా కలెక్టరేట్ లోని ప్రతి కార్యాలయం పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే ప్రతి కార్యాలయంలోని ఫైల్స్ అన్ని సక్రమంగా ఉంచుకోవాలని ప్రతి కార్యాలయ సిబ్బంది అటెండెన్స్ తప్పనిసరిగా ఫేస్ రికగ్నేషన్ యాప్ లో నమోదు చేయాలని, కలెక్టరేట్ లోని ప్రతి కార్యాలయంలో ఫైల్స్ సరిగా లేకపోయినా, శుభ్రంగా ఉండని కార్యాలయాల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు.నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబంధించి 28 దరఖాస్తులు, మున్సిపాలిటీ 6, డిఆర్డిఏ 4, డిపిఓ 4, మిగిలిన 20 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 58 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు.

# జిల్లాలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు







సమావేశంలో మాట్లాడుతున్న శాసనసభ్యులు పాయల్ శంకర్



హాజరైన ప్రజలు అధికారులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మాజీ ఉప ప్రధాని, బాబు జగజ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎస్టీయూ భవన్ లో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి కార్యక్రమానికి ఆదిలాబాదు పార్లమెంటు సభ్యులు గోడం నగేష్, స్థానిక ఎమ్మెల్యే పాయల శంకర్, ఎస్పీ అఖిల్ మహాజన్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూషలతో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సామాన్య కుటుంబంలో జన్మించిన జగజ్జీవన్ రామ్, దేశంలోనే అత్యధిక కాలం పార్లమెంటేరియన్‌గా ఉండి రక్షణ, కార్మిక, వ్యవసాయ శాఖల మంత్రిగా, ఉప ప్రధానిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. విద్యార్థులు, యువత మొబైల్ ఫోన్లు, ఇతర వ్యసనాలకు బానిస కాకుండా, ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని సూచించారు. బాబు జగజ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వంటి మహనీయుల జీవిత చరిత్రలను స్ఫూర్తిగా తీసుకోవాలని, సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉన్న ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల నుంచి మార్గదర్శకత్వం పొందాలని కోరారు. యువత కోసం ప్రభుత్వం పాలిసెట్, ఐటీఐ వంటి వివిధ వృత్తి విద్యా కోర్సులతో పాటు, విదేశీ విద్య కోసం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓవర్సీస్ నిధి వంటి పథకాలను అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నిరుద్యోగ యువత స్వయం ఉపాధి పొందేందుకు ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పీఎంఈజీపీ, ముద్రా లోన్ల వంటి పథకాల ద్వారా రాయితీతో కూడిన రుణాలు అందిస్తోందని వివరించారు. ఎస్సీ యాక్షన్ ప్లాన్ ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలు, పాడి పశువుల పంపిణీ, సోలార్ ఫామ్స్ వంటి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలో ఎస్సీ వర్గానికి చెందిన న్యాయవాదులకు శిక్షణ, స్టైపెండ్ అందిస్తున్నామని, అలాగే ఎల్పీఎస్ భూములకు బోర్లు, విద్యుదీకరణ పనులు చేపడుతున్నామని వివరించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరు అవకాశాలని సద్వినియోగం చేసుకొని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలనీ కోరారు. స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఆదిలాబాద్‌లో సుమారు 2000 ఎకరాల్లో పరిశ్రమల స్థాపనకు ప్రాథమిక సర్వే పూర్తయిందని, త్వరలోనే శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. అలాగే ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న విమానాశ్రయ నిర్మాణ పనులు మరో రెండు మూడు నెలల్లో ప్రారంభమవుతాయని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను గ్రీన్ ఛానల్ ద్వారా లబ్ధిదారులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. దళిత యువతకు బ్యాంకుల ద్వారా త్వరితగతిన రుణాలు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ ను ఆయన కోరారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని, బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు స్ఫూర్తి గా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అంతకుముందు స్థానిక ఎస్సీ సంక్షేమ శాఖ కార్యాలయ ఆవరణలో బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి సందర్భంగా చిత్రపటానికి, జగ్జీవన్ రామ్, అంబేద్కర్, పూలే దంపతుల విగ్రహాలకు, జగ్జీవన్ రామ్ కూడలి లోని విగ్రహం వద్ద కలెక్టర్, ఎస్పీ, ఎంపీ, ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్ పర్సన్, జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ అధికారి సునీత కుమారి, ఈడి మనోహర్, డిహెచ్ఎస్ఓ నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, డివైఎస్ఓ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కుస్లి అడవి ప్రాంతంలో చెరువు కుంట పనులు..అడవి లో జీవిస్తున్న వన్య ప్రాణుల నీటి దాహం తీర్చడానికి ఏర్పాటు చేస్తున్నాం ఎఫ్ఆర్వో రామకృష్ణ..



చెరువుకుంట పనులను పరిశీలిస్తున్న ఎఫ్ఆర్ఓ రామకృష్ణ




నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఏప్రిల్ 5 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని కుస్లి గ్రామ అడవి ప్రాంతంలో చెరువు కుంట పనులు శరవేగంగా నడుస్తున్నాయి ఆదివారం పనులను పరిశీలించిన ఎఫ్ఆర్ఓ రామకృష్ణ, మాట్లాడుతూ అడవి ప్రాంతంలో వన్య ప్రాణులకు తాగు నీటి కొరత లేకుండా నీరు పుష్కలంగా ఉన్నప్పుడే వాటి ని రక్షించగలమని అడవి జంతు నీటి దాహం తీర్చడానికి చెరువు కుంట ఎంతో ఉపయోగపడుతుందని అదేవిధంగా భూగర్భ జలాలు కూడా పుష్కలంగా పెరుగుతాయని నల్ల మట్టి నీటి ప్రవాహానికి తరలిపోకుండా ఉండడంతో పాటు చెట్లు ఎదగడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎఫ్ బీ ఓలు సాయా రెడ్డి, ఫైజల్ హుస్సేన్ అటవీ సిబ్బంది పాల్గొన్నారు

# ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ పూర్తి

## చైర్ పర్సన్ గా అంకం మౌనిక, వైస్ చైర్మన్ గా మహమ్మద్ సోయబ్ హుస్సేన్ ఎన్నిక







అమృత్ తెలంగాణ ఖానాపూర్ న్యూస్ ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా అంకం మౌనిక, వైస్ చైర్మన్ గా మహమ్మద్ సోయబ్ హుస్సేన్ లు ఎన్నికయ్యారు. కౌన్సిలర్లు.. చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికకు సంబంధించి తమ చేతులు ఎత్తి మద్దతు తెలియజేశారు. ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఎక్స్ అఫిషియో సభ్యునిగా ఓటు వేశారు. ఎన్నిక అనంతరం చైర్ పర్సన్ గా అంకం మౌనిక, వైస్ చైర్మన్ గా మహమ్మద్ సోయా హుస్సేన్ లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం అధికారులు వారికి ధ్రువీకరణ పత్రాలు అందించారు. పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మెన్ ఎన్నిక సందర్భంగా బందోబస్తు ను జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు ఎస్పీ ఉపేంద్రరెడ్డి లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్, జిల్లా అదన కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ప్రత్యేక అధికారి (సిపిఓ) జీవరత్నం, ఆర్డీవో రత్నకళ్యాణి, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో రమాకాంత్, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం బాసర క్షేత్ర పర్యటన సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు

## 500 మందితో పకడ్బందీ పోలీసు బందోబస్తు

## సీఎం బందోబస్తునుద్దేశించి అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల







సమావేశంలో మాట్లాడుతున్న నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల

అమృత్ తెలంగాణ బాసర న్యూస్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి గారి బాసర శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయ పర్యటన సందర్భంగా, బాసర గ్రామంలో ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తును ఉద్దేశించి మాట్లాడారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం 500 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు లిజిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బందోబస్తునుద్దేశించి మాట్లాడుతూ... విధుల్లో పాల్గొంటున్న పోలీసు అధికారులు, సిబ్బందికి విధులపై స్పష్టమైన సూచనలు, దిశా నిర్దేశాలు జారీ చేశారు. బాసర ఆలయ పరిసరాల్లో పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, పర్యటన మార్గమంతా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టడంతో పాటు, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించారు. భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని తెలిపారు. అలాగే ఆలయ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాల ద్వారా అనుమానాస్పద వ్యక్తులపై నిరంతర నిఘా ఉంటుందని తెలిపారు. డ్రోన్ కెమెరాలు, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా పనిచేస్తున్నాయని తెలిపారు. రూట్ సెక్యూరిటీ, కంట్రోల్ రూమ్ పర్యవేక్షణ వంటి అన్ని అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, డి ఎస్పీలు రాములు, శ్రీనివాస్,ఏఎస్పీ సాయి కిరణ్, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐ లు,ఎస్ఐ లు, ఆర్ ఎస్ ఐ లు,పోలీసు అధికారులు,సిబ్బంది ఉన్నారు.

# బంగారిగూడలో హత్య కేసులో నిందితుడు అరెస్ట్, రిమాండ్ : రూరల్ సీఐ కె ఫణిధర్





అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ బంగారిగూడలో జరిగిన హత్య కేసులో నిందితుడు షేక్ జమీర్ ఏ జమ్మూను ఆదిలాబాద్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని రూరల్ సీఐ కె ఫణిధర్ తెలిపారు. గత శుక్రవారం రాత్రి జరిగిన ఘర్షణలో బాధితుడు వెలిచాల రాజేష్ మరణించగా, బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు రూరల్ సీఐ కె ఫణిధర్ తెలిపారు. నిందితుడు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమానమైన అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై వి విష్ణువర్ధన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించిన అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్





అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ భారత మాజీ ఉప ప్రధాని, 'బాబుజీ'గా సుపరిచితులైన స్వర్గీయ డాక్టర్ బాబు జగజీవన్ రామ్ గారి 119వ జయంతి సందర్భంగా ఆదిలాబాద్ పట్టణంలో బాబు జగజ్జివన్ రామ్ విగ్రహం వద్ద అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన డాక్టర్ నరేష్ జాదవ్ అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర పోరాటంలోనే కాకుండా, స్వతంత్ర భారత నిర్మాణంలో బాబు జగజీవన్ రామ్ పోషించిన పాత్ర అద్వితీయమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు సుదీర్ఘకాలం కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా ఆయన అందించిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మాజీ టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గండ్ర సుజాత మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్ మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ లు గౌలి సంజయ్ ,అక్తర్ అలీ శివాజీ కంబ్లె బేల సోషల్ మీడియా కోఆర్డినేటర్ జితేందర్ తొడసం దౌలత్ రావు , చిట్యాల గంగన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు



బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకల్లో తాసిల్దార్ శ్రీకాంత్

నిర్మల్ జిల్లా ఏప్రిల్ 5 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఆదివారం స్వాతంత్ర సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ శ్రీకాంత్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాబు జగ్జీవన్ రామ్ కార్మికుల హక్కులు, రైతుల సంక్షేమం, దేశ ఆర్థికాభివృద్ధి, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చివరి శ్వాస వరకు పనిచేసిన గొప్ప నాయకుడని, తొలి దళిత ఉప ప్రధాని అని ఆయన కొనియాడారు. ప్రతి మనిషికి సమాన హక్కులు ఉండాలనే ఆయన సిద్ధాంతం నేటి సమాజానికి... ఆదర్శ మని అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా ఉప ప్రధాని జగ్జీవన్ రావు జయంతి వేడుకలు





మాజీ ఉప ప్రధాని జయంతి వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి

నిర్మల్ జిల్లా ఏప్రిల్ 5 అమృత్ తెలంగాణ అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో కీలక పాత్ర పోషించించిన గొప్ప నాయకుడు బాపు జగజీవన్ రామ్ అని నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రం లోని కలెక్టర్ చౌక్ లో జగజీవన్ రామ్ జయంతి పురస్కరించుకొని ఆయన విగ్రహా ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమర యోధుడు, జనతా పార్టీ నాయకుడు. అతను 1977 మార్చి 24 నుండి 1979 జూలై 26 వరకు భారతదేశ 4వ ప్రధానిగా తన సేవలనందించాడన్నారు . తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ప్రభుత్వంలో అనేక కీలక పదవులను చేపట్టాడని వాటిలో బొంబాయి రాష్ట్ర ముఖ్యమంత్రి, భారత హోంమంత్రి, ఆర్థికమంత్రి పదవులతో పాటు భారతదేశ 2వ ఉపప్రధాని పదవిని చేపట్టాడన్నారు. అంతర్జాతీయంగా దేశాయ్ తన శాంతి ఉద్యమం ద్వారా కీర్తి సంపాదించాడని, దక్షిణ ఆసియాలో ప్రత్యర్థి దేశాలైన పాకిస్తాన్, భారతదేశం మధ్య శాంతిని ప్రారంభించడానికి అనేక ప్రయత్నాలు చేసాడన్నారు. అలాంటి వ్యక్తి విగ్రహం ఏర్పాటు చేసుకోవడం మన బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జ్ కుచాడి శ్రీహరి రావు,కేంద్ర మాజీ మంత్రివర్యులు వేణుగోపాల్ చారి గారు, నిర్మల్ ఏఎంసీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి గారు, కౌన్సిలర్లు ్రూ రాజు, కత్తి నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి..పూలమాలలు వేసి..నివాళులు అర్పించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి






జగిత్యాల అమృత్ తెలంగాణ ఏప్రిల్ 05: బడుగు బలహీన హక్కుల రక్షకుడు బాబు జగ్జీవన్ రామ్..ఆయన ఆలోచన.. హక్కుల పోరాట వారసుడు అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు.రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పై ఉంది జగిత్యాల పట్టణంలోని మాజీమంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి స్వగృహంలో బాబూ జగ్జీవ న్ రామ్ 119 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి జగ్జీవ న్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, మౌనం నివాళులు అర్పించారు. బాబు జగ్జీవ న్ రామ్ అమర్ రహే.. ఆయన ఆశలు సాదిద్దాం అని నినాదాలు చేశారు.అణగారిన వర్గాలు, బడుగు బలహీన వర్గాల హక్కుల సాధన కోసం పోరాటం చేశారని స్మరించుకున్నారు. బాబు జగ్జీవన్ రామ్ పోరాటం స్పూర్తిదాయకం. రాజ్యాంగాన్ని రక్షించుకుంటూ, బడుగు బలహీన వర్గాల పక్షాన నిలుస్తున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి వెంట నడుస్తామని నినదించారు.బలహీన వర్గాల హక్కుల రక్షణ కోసం జగ్జీవన్ రామ్ ఆలోచన విధానాన్ని, ఆయన పోరాట మార్గం అనుసరిస్తూ, ప్రజలకు, అందుబాటు లో ఉంటూ, వారి హక్కుల రక్షణ కోసం పోరాటం చేస్తున్న జీవన్ రెడ్డి అడుగు జాడల్లో నడుస్తామని ముక్త కంఠం తో నినదించారు.దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన యోధుడు..బాబు జగ్జీవన్ రామ్ బహుముఖ ప్రజ్ఞాశాలి..ప్రజాస్వామ్య వాది..ఇందిరా గాంధీ మంత్రి మండలి లోనుండి కూడా అత్యవరస పరిస్థితిని ఎదిరించి, రాజీనమా చేశారు. జనతా పార్టీ అధినేత ప్రధాన మంత్రిగా అయ్యే అవకాశం ఉన్నప్పటికీ పెట్టుబడిదారులు అడ్డుకున్నారు.జాగ్జీవన్ రామ్ నాయకత్వంలో జనతా పార్టీ లో పని చేయడం నా అదృష్టం..బాబు జగ్జీవన్ రామ్ సమాతవాది.ప్రజాస్వామ్య వాది గా జాగ్జీవా న్ రామ్ నాకు స్పూర్తిదాయకం. బీ ఆర్ అంబేద్కర్ రాజ్యంగంలో పేర్కొన్న ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో జాగ్జీ వన్ రామ్ కూతురు మీనాకుమారి తన విశేష అధికారంతో రాష్ట్ర ఏర్పాటుకు సహకరించి,తెలంగాణ ప్రజల కల సాకారం చేశారు వ్యవసాయ ఉ త్పత్తులకు పెట్టుబడి సాయంతో పాటు మద్దతు ధర కల్పించాలి.నిరుపేద వర్గాలకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది.అందరికీ సమాన అవకాశాలు కల్పించడం ప్రభుత్వం బాధ్యత..బాబు జగ్జీవన్ రామ్ స్పూర్తి తో వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ఫీజు రీయింబర్స్ పథకం ప్రవేశ పెట్టారు.ఫీజు రీయింబర్స్ బకాయిలు ప్రభుత్వంచెల్లించకపోవడంతో తల్లిదండ్రుల పై భారం పడుతోంది.అన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్ జీవన్ రాంలి

## బాబు జాగ్ జీవన్ రాం జయంతి నివాళులు అర్పించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్




అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త బాబు జాగ్ జీవన్ రామ్ జయంతి సందర్భంగా నెరడిగొండ నివాసంలో చిత్రపటానికి పూలమాల వేసి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించిన బాబుజీ 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నీలిమ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, పీఏసీఎస్ చైర్మన్ నానక్ సింగ్, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, ప్రతాప్, వెంకటేష్, శ్రీను, విలాస్, ఉత్తమ్, సంతోష్, అశోక్, బాబులాల్ తదితరులు పాల్గొన్నారు

# జోనల్ ఆఫీసర్ కార్యాలయము, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, కాళేశ్వరం జోన్ జోన్ 1.

అమృత్ తెలంగాణ మంచిర్యాల న్యూస్ మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో శనివారం రాత్రి జరిగిన ఘటనపై, ప్రిన్సిపల్ సిబ్బంది మరియు విద్యార్థినుల నుండి పూర్తి వివరాలు సేకరించినట్టుగా జోనల్ ఆఫీసర్ శ్రీమతి సిహెచ్. గిరిజ ఒక ప్రకటనలో తెలియజేశారు. జరిగిన సంఘటన.. ఇద్దరు బాలికలకు, వారి మధ్యన ఉన్న మనస్పర్థల కారణంగా జరిగిందని, ఇందులో మేనేజ్మెంట్ తప్పు ఉన్నట్టుగా భావించలేమని పేర్కొన్నారు. సంఘటన జరిగినప్పుడు పాఠశాలలో ఇన్చార్జి ప్రిన్సిపల్ మరియు ఇతర సిబ్బంది, కొంతమంది పేరెంట్ కమిటీ సభ్యులు కూడా అక్కడే ఉన్నారని అన్నారు. ఇద్దరు బాలికలు వారికి ఉన్న వ్యక్తిగత కారణాలవల్ల మాటలతోనే పోట్లాడుకుంటూ ఉన్న సమయంలో, ఒక బాలిక తాత్కాలిక ఆవేశంతో ద్రావణాన్ని సేవించినట్టుగా తెలియవచ్చిందన్నారు. సంఘటన జరిగిన వెంటనే, ఉపాధ్యాయ సిబ్బంది సత్వరమే స్పందించి, చెన్నూర్ ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చి, ప్రాథమిక చికిత్స చేయించారన్నారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారని, ప్రస్తుతం బాలిక ఆరోగ్య పరంగా కోలుకుందని, మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేయబడినందున, తల్లిదండ్రుల సంరక్షణలోనే బాలికను వారి ఇంటి వద్దనే ఉంచామని తెలియజేశారు. చిన్న విషయాన్ని పెద్దదిగా ఊహించుకోవడం వల్లనే, ఈ స్థాయిలో ప్రచారం జరిగిందని, కానీ ప్రస్తుతం బాలిక క్షేమంగా ఉన్నందున ఈ విషయం ఇంతటితో వదిలివేయాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా ఈ చిన్న విషయాన్ని అనవసరంగా ప్రచారం చేస్తున్నారని మదన పడుతున్నారని కూడా జోనల్ ఆఫీసర్ వివరించారు.

Sd/– జోనల్ ఆఫీసర్.

# ఎస్సారెస్పీ నీటి విడుదలకు బిఆర్ఎస్ రాస్తారోకో

తుంగతుర్తి:అమృత్ తెలంగాణ: ఏప్రిల్ నెల చివరి వరకు ఎస్సారెస్పీ నీటిని నిరంతరాయంగా విడుదల చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ బృందం ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తూ రాస్తారోకో చేశారు.యాసంగి రైతు భరోసా ఒకేసారి ఇవ్వాలని రైతు భీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు.మండలంలో ఎస్సారెస్పీ జలాలు రానట్లయితే వరి పొలాలు ఎండిపోయే ప్రమాదం ఉందని రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉన్నారని అన్నారు.ప్రభుత్వ అధికారులకు తెలియపరిచినప్పటికీ కలెక్టర్ సైతం స్పందించడం లేదని స్థానిక ఎమ్మెల్యే నీటిపారుదల శాఖ మంత్రితో మాట్లాడి నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాములు గౌడ్,మండల నాయకులు తునికి సాయిలు,గోపగాని రమేష్ గౌడ్,తడకమళ్ళ రవి కుమార్,మండల సర్పంచ్లు మనోజ్,ఎల్లయ్య,మాజీ సర్పంచులు మండల నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.



# ఆహార పదార్థాల సంరక్షణపై శిక్షణ...

భువనగిరి.అమృత్ తెలంగాణ:99 రోజుల ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో ఈరోజు హెల్త్ వీక్ -- డే 1: ఫుడ్ సేఫ్టీ ఫోకస్ డే కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో స్వాతి , ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో బీసీ, ఎస్టి సంక్షేమ హాస్టళ్ల వంట సిబ్బంది, వార్డెన్లు, అంగన్వాడీ టీచర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హాస్టళ్లలో పిల్లలకు నాణ్యమైన, సురక్షితమైన ఆహారం అందించాలని, పరిశుభ్రత పాటిస్తూ ఫుడ్ పాయిజనింగ్ నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు.శారీరక ఆరోగ్యం కోసం సమతుల్యమైన ఆహారం తీసుకోవడం ఎంతో అవసరమని, ఫాస్ట్ఫుడ్కు దూరంగా ఉండి, పండ్లు, కూరగాయలు, ధాన్యాలు వంటి సహజ ఆహారాలను ఎక్కువగా తీసుకోవాలని అన్నారు. భువనగిరి గంజ్ ప్రాంతంలో ఈట్ రైట్ రిజిస్ట్రేషన్ మేళా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఎయిమ్స్ బీబీనగర్, స్వర్ణగిరి దేవస్థానం ఫుడ్ హ్యాండ్లర్లకు ఎఫ్ఓఎస్టిఏసి శిక్షణ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, జడ్పీ సిఈఓ శోభారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా వైద్యాధికారి మనోహర్, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, డిసిఓ మాధవి కూడా పాల్గొన్నారు.


# డ్రాగన్ బ్యూటీ క్రేజ్ తగ్గట్టుగానే..!



ఇప్పటికే తెలుగు, తమిళ్ లో వరుస ఆఫర్లు అందుకుంటుంది కయదు. అనుదీప్ కెవి, విశ్వక్ సేన్ కాంబినేషన్ లో వస్తున్న సినిమాలో అమ్మడు లక్కీ ఛాన్స్ అందుకుంది. ఎన్ని సినిమాలు చేశామన్నది కాదు ఎప్పుడు పాపులర్ అయ్యామన్నది ముఖ్యం అన్నట్టుగా ఇండస్ట్రీకి వచ్చి ఎన్నాళ్లయ్యింది అన్నది కాదు. ఎప్పుడు క్రేజ్ తెచ్చుకున్నాం అన్నది హీరోయిన్స్ కి లెక్క ఉంటుంది. అలా చేస్తున్న సినిమాలతో సినిమా సినిమాకు తమ రేంజ్ పెంచుకునే వారిలో చాలామంది భామలు ఉండగా వారిలో కొత్తగా డ్రాగన్ బ్యూటీ కయదు లోహర్ చేరింది. ప్రదీప్ రంగనాథన్ తో డ్రాగన్ సినిమాలో అమ్మడు నటించగా ఆ సినిమాతో సూపర్ పాపులారిటీ తెచ్చుకుంది. ఐతే ఈ సినిమాలో ఆమె పర్ఫార్మెన్స్ కి అదిరిపోయే మార్కులు పడ్డాయి. డ్రాగన్ ముందు వరకు కయదు రేంజ్ వేరు. ఆ సినిమా రిలీజ్ అయ్యాక కయదు లెవెల్ మారిపోయింది. డ్రాగన్ హిట్ తో యూత్ లో కయదుకి సూపర్ ఫాలోయింగ్ ఏర్పడింది. ఐతే డ్రాగన్ బ్యూటీ తన పాపులారిటీకి తగినట్టుగానే ప్లానింగ్ చేస్తుంది. ఇప్పటికే తెలుగు, తమిళ్ లో వరుస ఆఫర్లు అందుకుంటుంది కయదు. అనుదీప్ కెవి, విశ్వక్ సేన్ కాంబినేషన్ లో వస్తున్న సినిమాలో అమ్మడు లక్కీ ఛాన్స్ అందుకుంది. జాతిరత్నాలు సినిమా డైరెక్టర్, మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరో కాబట్టి ఈ సినిమా తప్పనిసరిగా కయదుకి మంచి హిట్ ఇస్తుందని నమ్ముతున్నారు. ఇదిలాఉంటే అమ్మడు సోషల్ మీడియా లో కూడా సందడి చేస్తుంది. ఆడియన్స్ లో తనకు వచ్చిన ఈ ఐడెంటిటీని మరింత పెంచుకునేలా చేస్తుంది కయదు లోహార్. అమ్మడు ఇలా ఫోటో షేర్ చేస్తే చాలు అలా వైరల్ అయిపోతున్నాయి. ముఖ్యంగా తెలుగు ఆడియన్స్ అయితే కయదు అంటే చాలా క్రేజీగా ఉన్నారు. ఆల్రెడీ కయదు టాలెంట్ చూసే శ్రీవిష్ణు అల్లూరి సినిమాకు ఆమెకు తీసుకున్నాడు. కానీ ఆ సినిమా వర్క్ అవుట్ కాకపోవడంతో ఆమెను ఎవరు పట్టించుకోలేదు. డ్రాగన్ సినిమా సక్సెస్ తర్వాత శ్రీవిష్ణు అల్లూరి సినిమా వీడియోస్ ట్రెండ్ అయ్యాయంటే కయదుకి తెలుగులో ఉన్న ఫాలోయింగ్ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. ఐతే పాపులారిటీ అందరికీ వస్తుంది కానీ దాన్ని సక్సెస్ ఫుల్ కెరీర్ గా మలచుకోవడంలోనే కథానాయికల క్లవర్ నెస్ ఆధారపడి ఉ ఒంటుంది. అందుకే కయదు కూడా మంచి ప్లానింగ్ తోనే సినిమాలు చేస్తున్నట్టు తెలుస్తుంది. మరి తెలుగులో అమ్మడికి వచ్చిన ఈ క్రేజ్ తో స్టార్ హీరోయిన్ రేంజ్ కి వెళ్లేలా తన సినిమాల సెలక్షన్ ఉంటుందా లేదా అన్నది చూడాలి.

# రంభ ఊర్వశి మేనక చేతులెత్తేస్తారు!

నోరా సోషల్ మీడియాల్లో బోల్డ్ ఫోటోషూట్లతోను పాపులరైంది. ఈ బ్యూటీ తాజా ఫోటోషూట్ నెవ్వర్ బిఫోర్ అంటూ కితాబిచ్చేస్తోంది యూత్. స్వర్గంలోరంభ– ఊర్వశి– మేనక లను కొట్టే అందగత్తెలున్నారా? ఇంద్రుని కుమార్తెల అందచందాల సమ్మోహనానికి గురి కాని మగాడున్నాడా? .. కానీ ఇప్పుడు ఆ అభిప్రాయం మార్చుకుంటారు. ఇదిగో ఇక్కడ ఆ ముగ్గురిని తలదన్నే అప్సరస ప్రత్యక్షమైంది. ఒకే ఒక్క లుక్కు చాలు.. అల్ట్రా బ్యూటీ ముందు పోటీపడలేక రంభ ఊర్వశి మేనక చేతులెత్తేస్తారు. పోటీ నుంచి నిరభ్యంతరంగా తప్పుకుంటారు. భారతీయ సినీపరిశ్రమలో దశాబ్ద కాలంగా హవా సాగిస్తున్న మొరాకో బ్యూటీ నోరా ఫతేహి దేవతా సుందరి రూపంతో కుర్రకారు గుండెల్లో నిదురిస్తోంది. మతి చెడే అందంతో కవ్వించడంలోనే కాదు.. అద్భుతమైన డ్యాన్సింగ్ ప్రతిభతో హృదయాలను



గెలుచుకుంది. నోరా సోషల్ మీడియాల్లో బోల్డ్ ఫోటోషూట్లతోను పాపులరైంది. ఈ బ్యూటీ తాజా ఫోటోషూట్ నెవ్వర్ బిఫోర్ అంటూ కితాబిచ్చేస్తోంది యూత్. ప్రఖ్యాత బ్రైడ్స్ టుడే కవర్ పేజీ కోసం నోరా ఫోజులు గుబులు రేకెత్తిస్తున్నాయి. ఈ భామ వైట్ అండ్ బ్లాక్ డిజైనర్ డ్రెస్ లో ఎంతో అందంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఆ నుదుటిన పాపిడిబొట్టు.. నల్లని కాటుక కళ్లు.. మెడలో వెండి హారం.. చూడగానే భారతీయ ట్రెడిషన్ ని ఎలివేట్ చేస్తుంటే, జడలో పది మూరల మల్ల చెండు సువాసనలు కుర్రకారును మత్తులోకి దించుతోంది. కెరీర్ మ్యాటర్ కి వస్తే...లారెన్స్ మాస్టార్ కాంచన చిత్రంలో నోరా ఫతేహి ఓ కీలక పాత్రలో నటిస్తోంది. ఈ సినిమా తాజా అప్ డేట్ తెలియాల్సి ఉంది. మరోవైపు రియాలిటీ షోల జడ్జిగాను నోరా పాపులరైంది.

# కిల్లింగ్ లుక్స్‌తో మిల్కీ బ్యూటీ

ఈమె చేసిన ఐటెం సాంగ్స్‌కి మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో ముందు ముందు మరిన్ని చేసే అవకాశాలు ఉ న్నాయి. మిల్కీ బ్యూటీ తమన్నా ఇండస్ట్రీలో అడుగు పెట్టి రెండు దశాబ్దాలు కావస్తుంది. 2005లో శ్రీ సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించడంతో పాటు ఎన్నో ప్రత్యేక పాటల్లోనూ నటించిన విషయం తెల్సిందే. హీరోయిన్‌గా మిల్కీ బ్యూటీ ఈమధ్య కాస్త స్లో అయినప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ఈమె ఇప్పటికీ వరుసగా సినిమాలు చేయడంతో పాటు వెబ్ సిరీస్‌ల్లో నటించడంతో పాటు మ్యూజిక్ వీడియోలను సైతం వదలడం లేదు. ఈమె చేసిన ఐటెం సాంగ్స్‌కి మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో ముందు ముందు మరిన్ని చేసే అవకాశాలు ఉన్నాయి. సినిమాలు, వెబ్ సిరీస్‌లు ఇలా అన్ని చోట్ల తన ప్రతిభను చూపిస్తూ తమన్నా ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతూనే ఉంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్‌తో సినిమాల్లో నటించడం ద్వారా ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతూ వస్తుంది. స్కిన్ షో చేసిన పాత్రలతోనే కాకుండా నటనకు ఆస్కారం ఉన్న పాత్రల్లోనూ నటించడం ద్వారా తమన్నాకు మంచి గుర్తింపు దక్కింది. ప్రస్తుతం ఈమె ఓదెల 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది. ఆ సినిమాలో లేడీ అఘోరి పాత్రలో నటించడం ద్వారా సర్‌ప్రైజ్ చేయబోతుంది. అఘోరి పాత్రలో నటించేందుకు తమన్నా ఎలా ఒప్పుకుందంటూ కొందరు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.



సినిమాలతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఇలాంటి ఫోటో షూట్స్‌తో తమన్నా సోషల్ మీడియాలో సందడి చేస్తూనే ఉంటుంది. ఈసారి మిల్కీ బ్యూటీ కవ్వించే చూపులతో చంపేస్తోంది. వయసు పెరిగినా కొద్ది తమన్నా మరింత అందంగా కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.




# సారీలో సెగలు పుట్టిస్తోన్న షామా సికిందర్!



బాలీవుడ్ టెంప్టింగ్ సంచలనం షామా సింకిందర్ హాట్ షో గురించి చెప్పాల్సిన పనిలేదు. నిక్కరేసినా..బికిని వేసినా..అందమైన చీర కట్టినా తనదైన మార్క్ ఎలివేషన్ తప్పనిసరి. చేతిలో సినిమాలు లేకపోయినా నెట్టింట క్రేజీ బ్యూటీగా వెలిగిపోతుందంటే? తనలో ఆ గ్లామర్ సీక్రెట్ అన్నదే కారణం. అందాల భామల్లో షామా షో మరింత ప్రత్యేకం. తనలో ఆ క్వాలిటీనే మిగతా భాలల నుంచి వేరు చేస్తుంది. యువత సహా పండు ముసలి వరకూ షామా హాట్ షోకి ఫ్లాట్ అయిపోవాల్సిందే. తాజాగా అమ్మడు మరోసారి సంప్రదాయ చీరకట్టులోనే చుక్కలు చూపిస్తుంది. ఇదిగో ఇక్కడిలా గులాబీ వర్ణం పువ్వుల డిజైన్ చీర మ్యాచింగ్ రవిక ధరించి వావ్ అనిపిపస్తుంది. చీరందమంతా షామా అందాల్లోనే దాగి ఉందా? అని ఆశ్చర్యం తప్పదు. సిగ్గులొలకబోస్తూ రెండు కళ్లు మూసుకుని పెదాలపై నవ్వుతో కుర్రాళ్లని అలా తొంగి చూసేలా చేయడం లేదు! ఒక ఫోటోలో అమ్మడి చెవులీలు హైలైట్ అని చెప్పాలి. డిజైన్ దిద్దులు అమ్మడి అందాన్ని మరింత ఫోకస్ చేస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తైతే షామాలో సిసలైన అందాలు మరో ఎత్తుగా నిలుస్తున్నాయి. పైటలా సైడేసి అందాలు విందు చేసేసింది. షోల్డర్ లెస్ బ్లౌజ్ లో షామా ఎద అందాలు ఓ రేంజ్ లో మంటలు పుట్టిస్తున్నాయి.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com